నన్ను క్షమించు రాజ్యం.....

-యం. ఉమామహేశ్వరరావు



ఆఫీసు మెయిన్‌గేటు సరిగ్గా పది అడుగుల దూరంలోనే ఉంది.

ఈ పదడుగులు పడితేచాలు గేటు చేరిపోవచ్చు. గేటుకీ, ఆఫీసుకీ మధ్య మరో పదడుగులు ఉంటుంది.

ఇలా కొలిచి కొలిచి నడవడం ఎంత కాలం?...

నడుస్తున్న దూరాన్నీ, గడుస్తున్న కాలాన్నీ కొలవడం ఎంతకాలం ?...

ఇదో యాంత్రిక జీవితం. తిరిగి తిరిగి యంత్రం చెడిపోతుంది. ఈది, ఈది ఈ సంసార సాగరంలో మనిషి అలసిపోతాడు.

అనంతం ఆ లో చ న లు పరి పరి విధాల పోతున్నాయి.

వేస్తున్న అడుగులు తడబడుతూ పదడుగుల దూరాన్నీ పదివందల్లాగ భావిస్తున్నాయి.

"హమ్మయ్య !! గేటు వచ్చేసింది ... సిటీ బస్సులో వస్తే ముప్ఫై పైసల ఖర్చు. అవి మిగల్తాయని చెప్పి నడక మొదలిడితే కాళ్ళు తేలి పోతున్నాయి."

అనంతం ఊపిరినిండా ఆలోచనలే క్రమ్ముకున్నాయి.

ఈ ప్రపంచం నిండా నిండివున్నది ఆక్సిజినూ, నైట్రోజను ప్లస్ మరేదో అని అంటారు గాని అదేమీ గాదు ....

డబ్బు ! ...

డబ్బుతోటే ఈ ప్రపంచం నిండివుంది.

డబ్బులేని మనిషికి ఊపిరి లేనట్లే లెఖ్ఖ.

ప్రాణాల్నీ, డబ్బునీ చెరో ప్రక్కపెట్టి ఏది కావాలో కోరుకొమ్మని అడిగితే మనిషి ముందు డబ్బుకే చేయి సాచుతాడు.

అదంతే !...

చిక్కటి చీకటి వలయంలా డబ్బు. మందులా డబ్బు. ఈ ప్రపంచం నిండా డబ్బు.

అనంతం గాల్లోకి చూసేడు. అప్పుడే ఎక్కువైన ఎండ చురుక్కున కళ్ళకు తగిలింది.

ఆఫీసు మెట్లు ఎక్కుతూ క్రిందకి చూసేడు అనంతం.

తనప్పుడే అరుమెట్లు ఎక్కి ఏడోమెట్టు మీద వున్నాడు.

ఇంతకాలం ఈ ఆఫీసు జీవితంలో ఎక్కేవి మెట్లే తప్ప ఏ ప్రమోషనూ లేదు. గుమాస్తాగా జాయనైనాడు. గుమాస్తాగానే రిటైరై పోతాడు.

మరికొన్ని గంటల్లో ఇప్పుడెక్కిన మెట్లన్నీ దిగక తప్పదు.

ఆఫీసు రిజిష్టర్‌లో సంతకం పెడుతూ చుట్టూ చూసేడు అనంతం.

అందరూ తనకంటే ముందుగానే వచ్చేసేరు

అవును వాళ్ళు తనకంటే ముందు రాగలరు. కాబట్టే తన కంటే ముందుగానే ఆఫీసులో ఉద్యోగపు మెట్లెక్కి గొప్పవాళ్ళయి కూచున్నారు.

జేబులోని రుమాలు తీసుకుని ముఖాన్ని తుడుచుకున్నాడు అనంతం.

ఇక పని ప్రారంభించాలి.

ఎలా ? ...

మనస్సు పనిమీద లగ్నం కావడం లేదు.

అంతరాంతరాల్లో ఎక్కడో కలుక్కుమంటున్న బాధ ...

"ఈ రోజు నీకు తప్పక మందు తెస్తాను రాజ్యం ! "

ఎంతో ధైర్యంగా, నమ్మకంగా, గుండెల్ని చిక్కబరుచుకుంటూ తన జీవిత భాగస్వామితో అన్న మాటలు మరోసారి గుర్తుకొచ్చేయి.

ఆ మాటలకు తనవేపు చూసిన రాజ్యం చూపుల్లో ఏదో మెరుపు. రోజురోజూ నీర్సంతో శుష్కించిపోయిన ఆ ముఖంలో ఏదో కాంతి. ఆ

కాంతి ముందు తను కొడిగట్టిన దీపంలా అయి పోతూ... తనలో తనే కుంచించుకుపోతూ...

అంతే చాలు...

తను తన భార్యను, తన జీవిత భాగస్వామిని నమ్మించగలుగుతున్నాడు. ఇన్నాళ్ళూ ఇలానే నమ్మించాడు.

కోరినవన్నీ యిస్తానని చెప్పి పదా? కాదు పాతికేళ్ళ నుంచి అబద్ధాలాడేడు.

చేస్తున్న ఉద్యోగంలో రాజీపడినా జీవితంతో రాజీపడలేక ఏదో పరాజయంతో క్షణ, క్షణం కుమిలి పోయేడు.

రాజ్యం!

అనంతం ఆలోచనలు రాజ్యం చుట్టూ తిరుగుతున్నాయి.

వారం రోజుల్నుంచి మూసిన కన్ను తెరవని జ్వరం. డాక్టరు దగ్గిరికి తీసుకెళ్ళలేని దౌర్భాగ్యంతో తనామె వంక చూడలేక, కుమిలిపోయేడు. కష్టం లప్పుడు కన్న బిడ్డలైనా ఉండాలి ... లేదా సంపాదించుకున్న డబ్బు అయినా ఉండాలి.

కన్న బిడ్డలు రెక్కలొచ్చి ఎగిరిపోయారు. ఎక్కడెక్కడో వున్నారు. వాళ్ళమీద ఆశ చాలా కాలం నుంచీ అడుగంటి పోయింది.

బారెడు బ్రతుకులో చేరడేసి బియ్యం గింజలకే సరిపోని జీతంతో డబ్బు సంపాదించడం అనే విషయాన్నే ఊహించలేదు.

అనంతం ఆలోచనల్లో ఉండగనే ఎవరో పలకరించేరు.

'ఏం అనంతంగారూ... ఒంట్లో బావుండ లేదా? అలా వున్నారు?'

సీనియర్ గుమాస్తా లోకనాథం పలకరింపుగా అన్నాడు.

''అబ్బే! ... ఏం లేదు. బాగానే ఉన్నానే!...''

సర్దుకుని ఫైల్లో తల దూర్చేడు.

లోకనాథం అక్కడి నుంచి ఏదో గొణుక్కుంటూ కదిలేడు.

మనస్సు పని మీదకు లగ్నం కావటమే లేదు. కళ్ళ ముందు తన భార్య రాజ్యం... మందులు ... డబ్బు... .

''పోనీ ఆఫీసులో ఎవర్నైనా అడిగితేనో?!...''

అనంతం గుండెల్ని బరువుగా పట్టి పిండినట్లయింది.

ఆఫీసులో అందరూ ఒకటే. జీవన గమ్యాన్ని చేరడంకోసం అందరూ పడే తాపత్రయం కూడా ఒకటే ...

కాని వాళ్ళకూ తనకూ ఏదో తేడా వుంది. తనలో లేని ఏదో తెలివి వాళ్ళలో వుంది. అందుకే తను నెలాఖర్లో లబ లబ లాడిపోయి కుంచించుకుపోతుంటే వాళ్ళు మాత్రం తల ఎత్తుకునే తిరగ్గలుగుతున్నారు. సవ్యంగా బ్రతక్కలుగుతున్నారు.

అనంతం దృష్టి మనిషి మనిషి మీదా పడుతూ కొంతసేపటిలో మరో మనిషి మీదకు జారుతున్నాయి.

''ఎవర్నడగాలి ?...''

''పోనీ లోకనాథాన్నే కదిపితే సరి!!

పదిరూపాయలన్నా యివ్వకపోడు. తనంటే కాస్తో, కూస్తో గౌరవం చూపిస్తున్న వాడు...''

అనంతం తన సీట్లోంచి లేచేడు భారంగా.

తను వచ్చిన పని లోకనాథానికి వివరించాడు. ఆ చెప్పడంలో గుండెల్లో రగిలే మంటల్ని అదుపులో వుంచుకున్నాడు

కుర్చీమీద మంచి వెనక్కి జారగిలబడ్డాడు లోకనాథం. ''సారీ! అనంతంగారూ! నా దగ్గర చిల్లిగవ్వ కూడా లేదీ సమయంలో. మీకు చెప్పలేక పోతున్నాను గానీ నిజంగా చాల బాధపడిపోతున్నాను.'' ఇంకా ఏదో చెప్పి ఒప్పించాలని చూసేడు లోకనాథం. కాని అనంతం అక్కడ లేడు.

అనంతం దృష్టి జనార్దనం పై పడింది ఎప్రంటిస్‌గా చేస్తూ ఆ మధ్యనే జూనియర్‌గా కన్ఫర్మ్ అయ్యాడు. కుర్రాడు. ఇంకా పెళ్లి కాలేదు. శోగ్గా, దర్జాగా వుంటాడు. ఆ మాత్రం డబ్బు పుట్టక పోదు.

ఈ బొమ్మ బొరుసు జీవితంలో అనంతం వంటి వారి జీవితం నాణెం ఎప్పుడూ బొరుసునే చూపిస్తుంది.

''జనార్దనం ఆడపిల్లల కోసమైతే డబ్బు ముఖం చూడడుగాని తన కెందుకిస్తాడు!! ప్రాధేయపడి అడుగుతున్న ముసలాడిని ఓ పురుగు క్రింద చూసి తల త్రిప్పేశేడు.

అనంతం ప్రేగుల్ని ఎవరో మెలిత్రిప్పి నట్లయింది.

రెండు ప్రయత్నాలూ ఘోరంగా ఫెయిలయ్యాయి. ఇక మూడో ప్రయత్నం ప్రక్క సెక్షన్‌లోనే ఉన్న రంగారావు.

అనంతం పట్ల బోల్డంత గౌరవం వున్నవాడు రంగారావు. సెక్షన్ ఆఫీసరుగా ప్రమోషన్ కావడానికి అనంతం ఎంతో సాయం చేసేడు. ఆ విషయాన్నే పదే పదే చెవుతూ, ''మీకు ఏ సమయంలోనైనా ఆదుకుంటాను అనంతం గారూ!!'' అనేవాడు రంగారావు.

అనంతం కాళ్లు నెమ్మదిగా ప్రక్క సెక్షన్ వేపు మళ్లేయి.

లోకనాథాన్ని, జనార్దనాన్ని ప్రాధేయపడి లేదనిపించుకున్నాక అనంతం అవమానం, సిగ్గు పడిపోయాడు. రంగారావు తన సీట్లోనే కనిపించాడు అనంతానికి.

''హమ్మయ్య! రంగారావు సీట్లోనే ఉన్నాడు. సాయం చేయకపోడు.''

అనంతాన్ని చూస్తూనే రంగారావు సాదరంగా ఆహ్వానించేడు. అవీ, ఇవీ, మాట్లాడేక తను వచ్చిన పని ఎంతో బాధతో, ఎంతో ఓర్పుతో చెప్పేడు అనంతం.

అడిగింది కేవలం ఇరవై రూపాయలే.

ఆ మాత్రం లోకనాథం దగ్గరా, జనార్దనం దగ్గరా లేకపోవచ్చు. కాని రంగారావు దగ్గర లేకపోవడం బాధగానే వుంది మరి!

రంగారావు నుంచి తనకు నెగిటివ్ రిప్లై వస్తుందని అనుకోలేదు అనంతం.

''సారీ అనంతంగారూ! నా దగ్గర ఈ నెల పూర్తిగా ఎక్సాష్ట్ అయిపోయింది డబ్బు. ఏమీ అనుకోవద్దు. అయాం ఎక్స్‌ట్రీమ్లీ సారీ!!...''

''సారీ!... ఈ సారీలూ, ఎపాలజీలూ, అనంతం జీవితంలో ఎన్నో విన్నాడు. రంగారావు పట్ల తన అభిప్రాయం ఎన్నడూ మారదు. కాని పరువునీ, మర్యాదనీ ఓ ప్రక్క పెట్టినా ఫలితం లేక పోయింది గదాని కుమిలి పోయేడు అనంతం. కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లుతుండగా తన సెక్షన్‌లోకి అడుగులు వేసేడు.

''నువ్వు దురదృష్టవంతురాలివి రాజ్యం!!''

గుండెల్లోనే బాధగా గొణుక్కున్నాడు భార్యను తలుస్తూ.

పాతిక సంవత్సరాల సర్వీసు కేవలం యిరవై రూపాయల్ని పుట్టించలేక పోయింది. తన పెద్దరికం గడ్డిపోచ కింద తయారైంది.

''లోకనాథానికీ, జనార్దనానికీ తనంటే అసహ్యం లేకపోవచ్చు. గౌరవమే ఉండొచ్చు. కాని తనకు డబ్బు సర్దుబాటు చేయడంలో ఏదో యిబ్బంది వుండి వుంటుంది.''

''బాబుగారు మిమ్మల్ని పిలుస్తున్నారండి .'' ప్యూను చెప్పి వెళ్లిపోయాడు. చివ్వున తలెత్తి చూసే లోపుగా అతను కదిలేడు. బాస్‌పిలుస్తున్నాడు. బాస్ పేరు భూషణం అక్కౌంట్స్ జనరల్ ఆఫీసు నుంచి ఆ మధ్యనే డైరెక్టుగా రిక్రూట్ అయ్యాడు.

మంచి తెలివీ, హొరవా వున్నవాడతను.

పనిలో ఏ తప్పునీ సహించలేని వ్యక్తి.

అనంతం ఆఫీసరు రూమ్‌లో అడుగుపెట్టేడు భూషణం చిర్నవ్వుతో పలకరించేడు.

''ఈ రోజు మా బేబీ 'బర్త్‌డే' అండీ! సాయంత్రం ఆఫీసుకాగానే వస్తారుకదూ!! ''

అనంతం కంగారు పడ్డాడు. అయినా తమాయించుకున్నాడు.

''అలాగే సార్!...''

అంతే అని అక్కడి నుంచి పైకి వచ్చేసేడు అనంతం.

''బాస్ కూతురు బర్త్‌డే... సాయింత్రం ఆరు గంటలకి...''

తలలో వేయిడైనమైట్లు పేలినట్లుంది అతని పరిస్థితి. తన భార్య రాజ్యానికి మందులకే ఇరవై రూపాయలుసంపాదించలేని తన బ్రతుక్కి ఆఫీసరు గారి బేబీబర్త్‌డేకి వెళ్ళడం కూడానా ? ''

దుఃఖాన్ని దిగమింగు కుంటూ అక్కడినుంచి కదిలేడు.

''రాజ్యానికెలావుందో? ఈ వేళ నీకు తప్పక మందులు తెస్తాను రాజ్యం!'' పిచ్చిది... తనంటే ఎందుకంత పడిచస్తుంది?... తను భర్తగాబట్టి. భరించేవాడు గాబట్టి.

మళ్ళీ నడుస్తున్నాడు అనంతం. ఈసారి అతని కాళ్ళు ఆఫీసునుంచి ఇంటికే. ఊపిరి భారంగా వుంది. అడుగులో అడుగులు వేసుకుంటూ కదుల్తున్నాడు.

త్రోవలోనే ఆఫీసరు భూషణంగారిల్లు.

''పోనీ వెళ్ళి ఆ పాపను దీవించి వస్తేనో!...'' గుండెల్నిండా ఫకాల్మని నవ్వు వచ్చింది.

''తను దీవించడమా ?... దీవిస్తే తన దరిద్రం అంటుకుపోదూ ?! చేతిలో చిల్లికానీ

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎమ్ - గుంతకల్లు

అవినీతి, లంచగొండితనం దోపిడీ దౌర్జన్యాలకు అలవాలమై స్త్రీకి రక్షణ ఇవ్వలేని ఈ సమాజంపై నేటి యువతీ యువకులకు మీ సలహా ?

★ స్త్రీ బయట ప్రపంచంలోకి వచ్చింది కనుకనే ఈ అనర్థాలన్నీ — అంచేత మాట్లాడక — లోపల కూర్చోపెట్టాలి — అనుకోకుండా వుంటే చాలు. చీకటి తొలగిపోడానికీ, వెల్గులు రావడానికీ మధ్య కొద్ది క్షణాలు గాఢాంధకారం కమ్ముకొంటుంటుంది ... అది కొద్దిసేపే అయినా సుదీర్ఘంగా తోస్తుంది. ప్రస్తుతం మన సమాజం అలాంటి సంధి కాలంలో వుందని అన్పిస్తుంది నాకు. ఈ అదనులో ఆడది ఏ మాత్రం పిరికితనం ప్రదర్శించినా తరాలు వెనక్కి నెట్టివేయబడుతుంది.

కె. జి. కె; కె వి. - న్యూఢిల్లీ

13–8–82 వార పత్రికలో కాకినాడ పఠితకి మీరిచ్చిన జవాబు చదివాక మీకు ఉత్తరం రాసి అభినందనలు చెప్పాలనిపించింది. "జీవితంలో మగాడి పక్క పంచుకోవడమే ముఖ్యం కాదు. మనిషిగా నైతిక బలంతో తలెత్తుకుని, సగర్వంగా కూడా తిరగగలగాలి ఆడది" ఈ విషయం ప్రతి స్త్రీ గుర్తించాలి...

★ గుర్తిస్తేనే — మనిషిగా గుర్తింపబడుతుంది.

జి. వి. ఆర్ - విజయవాడ

నేటి రాజకీయ నాయకులపై మీ అభిప్రాయం?

★ మహోన్నతుల భుజాలెక్కి కూర్చున్న పిగ్మీలు ! అందుకే వారికంటే — ఎక్కువ మేర చూడకల్గుతున్నారు.

మధు - కొత్తాల

దేశం, సాహిత్యం, సంసారం అన్నీ స్త్రీ చేతిలో వున్నా ఈ దేశంలో స్త్రీకి గౌరవం లేదు. ఎందుకండీ ?

★ అవన్నీ పురుషుడు స్త్రీ చేతిలో వుంచుకోనిచ్చాడన్న — మగ దృక్పథమే కారణం.

ఎ. ఎస్. ఆర్. - కందికుప్ప

ఈ దేశంలో కష్టపడి బాగా చదుకోవాలనే ఆసక్తి కలవారికి కులాల ప్రమేయం లేకుండా సీటు లభించే మంచి కాలం ఏనాటికైనా వస్తుందా ?

★ రాదు. ఏ మైనారిటీ కమ్యూనిటీగానో, ప్రొటెక్టెడ్ జాతిగానో పార్లమెంటుచేత డిక్లేరు చేయించుకోవాలి. అప్పుడు ప్రత్యేక కాలేజీలూ సదుపాయాలూ వీరికీ వస్తాయి.

టి. టి. ఎమ్. ఆర్. - పెదకాకాని

మంచికిపోతే చెడు ఎదురౌతుంది ఎందుచేత ?

అడక్కుండా 'మంచి' చేయడానికి దిగిపోడం వల్ల.

మానవ జీవిత పరమార్థం ఏమిటి ?

★ సృష్టిలో ఉత్తమమైన మానవుడు ప్రతిక్షణం 'జంతువుకంటె బెటర్' అని నిరూపించుకుంటూ పోవడమే ప్రస్తుత పరమార్థంగా గోచరిస్తుంది.

కె. ఎ - కాకినాడ

అమ్మాయిలు ఎక్కువగా ఎటువంటి వారిని కోరుకుంటారంటే అస్తమానమూ ఏదో చమత్కారంగా జోకులు వేసేవారిని, నవ్వించేవారిని, చురుగ్గా వారిముందు నటన చేసేవారిని కోరుకుంటారు.

★ అది పెళ్లికి ముందు !

బి. ఎస్ - విజయనగరం

ప్రేమించడం నేరమా ?

★ కాదు— ఆ ప్రేమించింది పక్కింటావిడ భర్త కాకపోతే.

నేను ఒక అబ్బాయిని ప్రేమించాను యింట్లో ఎవరూ ఆమోదించడంలేదు.

★ అప్పుడధికదా చరితార్థం అవుతుంది !

టి టి ఆర్. - బొబ్బిలి

పునర్జన్మ వుందంటారా ? మీ అభిప్రాయం ?

★ ఉన్నట్టే వుంది — అదేవిటో కొందర్ని నేను గుర్తుకూడా పడుతున్నాను !!

గణేశ్ ఆదోని

మనకి ఏ మాత్రం స్వాతంత్ర్యం వచ్చిందంటారు ?

★ అధికారం వుంటే చాలానే వచ్చింది అధికారం లేకపోతే — ఏం లేదు.

యు యు. యు. - ఎమ్మిగనూరు

ఒకసారి మాట తప్పిన వ్యక్తిని ఎప్పటికీ నమ్మకూడదు అంటాడు షేక్స్పియర్ — మరి

★ అవి ఆ రోజులు. తప్పు ఒప్పుకుని క్షమాభిక్ష కోరిన వ్యక్తిని మన్నించడం, యీనాటి సభ్యత

జి ఆర్. కె - తుని

నవ్వే ఆడదాన్ని నమ్మకూడదంటారు మరి నవ్విస్తూ నా మనసు దోచుకొందొక అమ్మాయి ఏమనాలి ?

★ బాగుందయ్యా... లేకపోతే ఏడుపు ముఖం వేసుకువుంటారా ఆడవాళ్లంతా ?! వెకిలిగా ప్రవర్తించేవారిని — జాగ్రత్త ! అని ఆ నానుడి అర్థం.

డి. హెచ్ ఆర్. ఆర్ - సికింద్రాబాదు

స్నేహితులా ? సంపదా ? ఏది ముఖ్యం ?

★ సంపద ఎప్పుడూ స్నేహితుడు కాకపోవచ్చునేమో— స్నేహితుడెప్పుడూ సంపదే. ★

లేకుండా ఉత్తచేతుల్తో వెళ్ళి "హేపీ బర్త్‌డే టూ యూ. ." అన్న పదాలు పలకాలంటే చాల బాధగా వుండదూ...

ఆఫీసరుగారు హోదాకు తగ్గట్టుగా చేతిలో ఏ పేకెట్‌తోనో వెళ్ళొద్దూ...

బహుమానాల కోసం... ప్రజల్లో గుర్తింపుల కోసం, పెంచుకోదలచిన పరపతి కోసం తయారైన ఈ బర్త్‌డేలు ఉత్తచేతులకీ, దరిద్రపు మొహాలకీ, ఎంట్రన్సు పలుకుతాయా ?

అనంతం ఆలోచన్లతో నడుస్తూండగనే ఆఫీసరు భూషణంగారింటి సమీపానికి వచ్చేసేడు.

భూషణంగారింటిముందు ఒకటి రెండు కార్లు ఆగివున్నాయి. రిక్షాలు ఆగివున్నాయి. లోపలకు వెళ్ళేవాళ్ళు వెళ్తున్నారు.

దూరంగా ఎవరివో నవ్వులు వినిపించి అటు చూసేడు అనంతం.

లోకనాధం .. జనార్ధనం కనిపించేరు. వాళ్ళ చేతుల్లో పెద్ద పెద్ద పేకెట్‌లు. వాళ్ల మాటల్లో ఇంగ్లీషు భాష.

తనకు బాధగా 'సారీ' చెప్పిన లోకనాధం ఆఫీసరుగారింట్లోకి హుషారుగా అడుగులు వేస్తున్నాడు

తనంటే గడ్డిపోచలా అసహ్యించుకున్న జనార్ధనం చేతిలో ఏదో పెద్ద పేకెట్ వుంది. బ్రతకడం నేర్చినవాళ్ళు వాళ్ళంతా.

ఏ ఎండకా గొడుగు ధరించడం తెలిసినవాళ్ళు... వాళ్ళకి తన బాధతో పన్లేదు. అయినా వాళ్ళకి తనెవరు ?

తనకోసం వాళ్ళు డబ్బెందుకీయాలి ?

అనంతం కనుకొలకుల్లో నీళ్ళు చిప్పిల్లినాయి. తుడుచుకుంటూ వెనుదిరిగి అడుగులువేసి కదిలేవాడల్లా రిపీమని ఆగిపోయాడు.

ఆఫీసరుగారింటి ముందు అప్పుడే వచ్చి ఆగిన టాక్సీలోంచి భార్యా పిల్లలతో ఎంతో అట్టహాసంగా దిగేడు రంగారావు.

ఈ నెల పూర్తిగా ఎగ్జాష్ట్ అయిపోయింది డబ్బు . వెరీ సారీ ? అన్న రంగారావు, టాక్సీ వాడికి ఎంతో నిర్లక్ష్యంగా జేబులోంచి పర్స్‌తీసి పాతిక రూపాయలను తీసి ఇస్తున్నాడు

అనంతంలో కోటి కన్నీటి కడవలు పగిలిపోయాయి.

గుండె బ్రద్దలైంది. బాధతో ఉక్కిరిబిక్కిరైపోయాడు . .

హృదయ కవాటాల్ని తెరచుకుంటూ వస్తున్నాయి ఏవేవో మాటలు . అతని పెదవులు అస్పష్టంగా గొణుగుతున్నాయి. "నన్ను క్షమించు రాజ్యం .. " ★